క్లుప్తంగా

తైక్వాండోలో విద్యార్థినికి గోల్డ్‌మెడల్



మెడల్ సాధించిన మయేరా కల్సుమ్‌ను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని ఎస్ఆర్ డీజీ పాఠశాల విద్యార్థిని మయేరా కల్సుమ్ తైక్వాండో పోటీలో గోల్డ్‌మెడల్ సాధించింది. హైదరాబాద్‌లో డిసెంబర్30 నుంచి జనవరి 2వ తేదీ వరకు నిర్వహించిన సీఎం కప్ తైక్వాం డ్లో పోటీల్లో ఈ పతకం గెలుచుకుంది. సీఎం కప్ తైక్వాండో అండర్–14 విభాగంలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన మాయేరా కల్సుమ్‌ను పాఠశాల బృందం ప్రత్యేకంగా అభినందించింది. అభినందించిన వారిలో పాఠశాల డీజీఎం, జోనల్ ఇన్‌చార్జ్ సురేష్, ప్రిన్సిపల్ జానీలతో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులున్నారు.

హాస్టల్ విద్యార్థులకు రైస్ మిల్లర్స్ చేయూత



కలెక్టర్‌కు దుప్పట్లు, మొక్క అందజేస్తున్న రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు

మిర్యాలగూడ : స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు గురువారం కలెక్టర్ ఇలా త్రిపాఠిని కలిసి హాస్టల్ విద్యార్థులకు కోసం వంద దుప్పట్లను అందజేశారు. అనంతరం కలెక్టర్‌కు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, కార్యదర్శి వెంకటరమణ చౌదరిలు మొక్కను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లు ఉన్నారు. అలాగే మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, తహసీల్దార్ బాబులకు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఇరిగేషన్ డివిజన్ ఈఈగా నెహ్రూనాయక్

గుర్రంపోడు : నీటిపారుదల శాఖ గుర్రంపోడు డివిజన్ ఈఈగా నెహ్రూనాయక్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత ఈఈ ఆనందరావు నుంచి నెహ్రూనాయక్ బాధ్యతలు స్వీకరించారు. ఆనందరావు పెబ్బేర్ నీటిపారుదల శాఖ డివిజన్ ఈఈ గా బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా కార్యాలయ ఉద్యోగులు నూతన ఈఈ, బదిలీపై వెళ్లిన ఈఈలను ఘనంగా సన్మానించారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

కొండమల్లేపల్లి : ఎన్నికల ముందు వ్యవసాయ కార్మికులకు ఇచ్చిన హామీని అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం చెందిందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పాల శీతలీకరణ కేంద్రంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటి సభ్యుడు కంబాలపల్లి ఆనంద్, జిల్లా సహాయ కార్యదర్శి రాములు, యాదయ్య పాల్గొన్నారు.

షీ టీంపై అవగాహన

మిర్యాలగూడ అర్బన్ : విద్యార్థినులు షీ టీం గురించి తెలుసుకోవాలని షీటీం ఎస్ఐ నరేశ్ అన్నారు. గురువారం పట్టణంలోని అశోక్‌నగర్‌లోని గోల్కొండ స్కూల్లో విద్యార్థినులను షీ టీంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే డయల్100కు సమాచారం ఇవ్వాలని, ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచి నిందితులను కఠినంగా శిక్షిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఉపేందర్, ప్రిన్సిపాల్ అజయ్‌కుమార్, నవీన్‌రెడ్డి, గోపాల్, అతీక్, వెంకటేశ్వర్లు, రాజేశ్వరి, మలీహ, భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా నాకాబందీ



కారును తనిఖీ చేస్తున్న పోలీసులు

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో గురువారం రాత్రి ముమ్మరంగా నాకాబందీ నిర్వహించారు. సాయంత్రం 6గంటల నుంచి ఎనిమిది గంటల వరకు నిర్వహించిన తనిఖీల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేసి కేసులను నమోదు చేశారు. అదే విధంగా నంబర్ ప్లేట్లు, సరైన పత్రాలు లేని ద్విచక్రవాహనాలను గుర్తించి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ కె. రాజశేఖర్‌రాజు మాట్లాడుతూ.. వాహనదారులు నంబర్ ప్లేట్లను ట్యాపరింగ్ చేసిన, నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపినా వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

డిండిలో తాగునీటి కష్టాలు

- రిజర్వాయర్ ఉన్నా తప్పని ఇబ్బందులు
- సక్రమంగా సరఫరా కాని భగీరథ నీరు
- పలుమార్లు విన్నవించినా అధికారుల స్పందన కరువు

డిండి : ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురవడంలో మండల కేంద్రంలోని డిండి ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండి అలుగు పోసింది. ప్రాజెక్టులో నిండా నీరు ఉన్నా ఉండి డిండి పట్టణ ప్రజలకు మాత్రం తాగునీటి సమస్య తప్పడం లేదు. తాగునీరు సరిపడా రావడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఈ విషయం చెప్పుకునేందుకు స్థానిక సర్పంచ్, ఎంపీటీసీల పదవి కాలం ముగియడంతో వారు అందుబాటులో లేక సంబంధితాధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటి పరిష్కరించే విధంగా పనిచేయాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలున్నా ప్రత్యేకాధికారులు మాత్రం వారు నిర్వహిస్తున్న శాఖ పనులకే పరిమితమై గ్రామ పాలన గాలికొదిలేసినట్లైందిజ



ఐబీ క్వాటర్స్‌లో నీరు లేకుండా ఖాళీగా ఉన్న వాటర్ ట్యాంక్

మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో...

మిషన్ భగీరథ పథకంలో భాగంగా అందించే తాగునీరు డిండి పట్టణంలో వారంలో రెండురోజులకొకసారి అరకొరగా సప్లయ్ అవుతుండటంతో తాగునీటికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డిండి జనాభా దాదాపు 10వేలకు గాను ప్రతిరోజు 450కేఎల్(నాలుగు లక్షల యాభైవేల లీటర్లు) వాటర్‌ను మిషన్ భగరథ ద్వారా కృష్ణాజలాలు అందించాలని ఆదేశాలున్నాయి. కానీ వాటిని ఏమి పట్టించుకోకుండా రెండు రోజులకొకసారి కేవలం 150 నుంచి 200కేఎల్ వాటర్ మాత్రమే ఇచ్చి సంబంధితాధికారులు చేతులు దులుపుకుంటున్నారు. దీంతో గ్రామంలో తాగునీటి సమస్య ఏర్పడిందని గ్రామ కార్యదర్శి జంగయ్య పేర్కొంటున్నారు. జనాభా సంఖ్యకు అనుగునంగా మిషన్ భగీరథ వాటర్ సప్లయ్ చేయాలని సంబంధితాధికారులకు పలుమార్లు చెప్పినా తీరు మారడం లేదని కార్యదర్శి పేర్కొంటున్నారు. న్నతాధికారుల పర్యవేక్షణ కొరవడతోనే గ్రామాల్లో తాగునీటితోపాటు పలు సమస్యలు తలెత్తుతున్నాయని ప్రజల నుంచి బహిరంగంగానే విమర్శలు వినిస్తున్నాయి.. ఇప్పటికై నా ప్రజా ప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి డిండి గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా చూడాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం



మా కాలనీకి సరపడా తాగునీరు అందడం లేదని పంచాయతీ అధికారులు తెలిసినా ఎవరూ పట్టించుకోవడం లేదు. పలు మార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలి.

– బి. కవిత, డిండి

ఫిల్టర్ వాటర్ కొంటున్నం



మిషన్ భగీరథ పథకంలో భాగంగా సప్లయ్ చేసే కృష్ణజలాలు సక్రమంగా అందడంలేదు. దీంతో ప్రైవేట్ ఫిల్టర్ వాటర్ ను కొనుగోలు చేస్తున్నాం. అధికారులు స్పందించి రోజూ తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలి. డబ్బులు ఇచ్చి కొనుగోలు చేయడం ఇబ్బందిగా ఉంది.

– కె. వెంకటమ్మ, డిండి

విన్నవించినా పట్టించుకోవడం లేదు

డిండి పట్టణ జనాభా సంఖ్యకనుగునంగా మిషన్ భగీరథ వాటర్ సప్లయ్ కావడం లేదు. దీంతో ప్రజలు తాగునీటి సమస్యకు గురవుతున్న మాటా వాస్తవమే.. మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్‌లను పూర్తిస్థాయిలో ప్రతి రోజూ నింపాలని సబందితాధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదు.

– జంగయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి, డిండి

సమస్యల పరిష్కారానికి కృషి

- దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ : వడ్డెరుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. గురువారం వడ్డెర సంఘం దేవరకొండ నియోజకవర్గం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి మా ట్లాడారు.ఈ కార్యక్రమంలో గండికోట వెంకటయ్య, దాసర్ల నర్సింహ, కృష్ణ, వరికుప్పల వెంకటయ్య, శ్రీను, వేముల వెంకట్రాములు, ఓర్సు బిక్షపతి, రవి, హరీశ్, నర్సింహ, వెంకటేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

చెన్నయ్య మృతి బాధాకరం

కొండమల్లేపల్లి : కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షుడు చేపూరి చెన్నయ్య మృతి బాధాకరమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో చేపూరి చెన్నయ్య భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట కొండమల్లేపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉట్కూర వేమన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్‌రెడ్డి, అందుగుల లింగయ్య తదితరులున్నారు.

ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

చింతపల్లి : మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వర్ నగర్, గొడుకొండ్ల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో గురువారం నిర్వహించిన శ్రీ సంతోషి మాత 12వ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే బాలు నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి ఆశీస్సులతో దేవరకొండ ప్రాంత ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్, గోవర్ధన్, గోపాల్, మధ్యాల కృష్ణ, ఆలయ కమిటీ చైర్మన్ లక్ష్మణ్, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సభ్యులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలి



చింతపల్లి సాయినాథుడి ఆలయంలో అదనపు ఎస్పీ మౌనిక

చింతపల్లి : ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలి అని దేవరకొండ సబ్ డివిజన్ అదనపు ఎస్పీ మౌనిక అన్నారు. గురువారం చింతపల్లి మండల కేంద్రంలో కొలువై ఉన్న శ్రీ సాయి సన్నిధి దేవాలయాన్ని ఆమె దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆలయ వేద పండితుల మంత్రోచ్ఛరణలతో ఘన స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానించి బాబా చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మౌనిక మాట్లాడుతూ రెండో షిర్డీగా పిలుస్తున్న చింతపల్లి శ్రీ సాయినాథుడి ఆలయాన్ని రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు దర్శించుకోవడం ఎంతో సంతోషమైన విషయమన్నారు. ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆమె సాయిబాబాను కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ నవీన్ కుమార్, చింతపల్లి ఎస్ఐ యాదయ్య ఉన్నారు.

కారుణ్య మరణానికి అనుమతి ఇవ్వండి

- తహసీల్దార్ కార్యాలయం ఎదుట బాధితుల నిరసన

పెద్దవూర : తమకు న్యాయమైనా చేయండి లేదంటే కారుణ్య మరణానికి అనుమతైనా ఇవ్వండని గుర్రంపోడు మండలం మొసంగి గ్రామానికి చెందిన బొంగరాల వెంకటమ్మ కుటుంబ సభ్యులతో కలిసి గురువారం పెద్దవూర తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని కొత్తలూరు గ్రామ శివారులో 2008లో సర్వే నంబర్ 97ఊ లో రెండు ఎకరాల భూమిని కొనుగోలు చేసినట్లు తెలిపారు. 2020 వరకు సేద్యం చేసుకున్నా ధరణి సమస్యలతో పక్కన ఉన్న రైతుల పేరుమీద తమ భూమి మార్చారని పేర్కొన్నారు. న్యాయం చేయాలని రెండేళ్లుగా తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా ఎలాంటి న్యాయం చేయడం లేదని తెలిపారు. భూమిపై పొజిషన్‌లో ఉన్న వారికే న్యాయం జరుగుతుందని పేర్కొంటూ కాలయాపన చేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేసిన ధరణి తప్పిదాలతో వేరే వారిపై తమ భూమి ఎక్కించారని దీంతో తాము రెండు ఎకరాల భూమిని కోల్పోవాల్సి వస్తుందని తకు న్యాయం చేయాలని వేడుకున్నారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు.



తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న బాధితులు

సీఎంఆర్ డెలివరీకి అనుమతించాలని వినతి



కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతిపత్రం అందజేస్తున్న జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు

హాలియా : 2024–2025 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన ధాన్యానికిగాను బియ్యం డెలివరీ చేయడానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ ఇలా త్రిపాఠిని కలిసి వినతిపత్రం అందజేశారు. 2023–2024 సంవత్సరంలో జిల్లా మిల్లర్లు అంతా ఖరీఫ్ సీజన్‌కు 100శాతం సీఎంఆర్ డెలివరీ పూర్తిచేశామని తెలిపారు. రబీ సీజన్‌లో కూడా 86శాతం డెలివరీ పూర్తి చేశామని కొంత మంది మిల్లర్లు పూర్తిచేసి ఖాళీగా ఉన్నందునా, 2024–25 వానాకాలం సీజన్‌కు సంబంధించి ప్రభుత్వం అప్పగించిన ధాన్యాన్ని మర ఆడించి సీంఆర్ చేయడానికి మిల్లర్లు సిద్ధంగా ఉన్నందునా అనుమతించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ త్రిపాఠికి వారు నూతన సంవత్సర శుభాక్షాంక్షలు తెలిపి పూలమొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కర్నాటి నారాయణ, జనరల్ సెక్రటరీ రేపాల భద్రాద్రి రాములు, గౌరవ అధ్యక్షుడు చిట్టిపోలు యాదగిరి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ జూలకంటి ఇంద్రారెడ్డి, దేవరకొండ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సముద్రాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి



బహుమతులు అందజేస్తున్న డీఎం

దేవరకొండ : ఆర్టీసీ సేవలను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ డిపో మేనేజర్ తల్లాడ రమేష్‌బాబు అన్నారు. డీలక్స్ బస్సులో ప్రయాణించి లక్కీ డ్రా ద్వారా ఎంపికైన ముగ్గురు మహిళలకు గురువారం ఆయన బహుమతులు అందజేసి మాట్లాడారు. ప్రతి 15రోజులకు ఒకసారి డ్రా పద్ధతిన ముగ్గురిని ఎంపిక చేస్తున్నట్లు పేర్కొన్నారు. డీలక్స్ బస్సుల్లో ప్రయాణించే మహిళా ప్రయాణికులు టికెట్ వెనకాల పేరు, ఫోన్ నంబర్ రాసి బస్సుల్లో ఏర్పాటు చేసిన బాక్స్‌లో వేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడీఎం పడాల సైదులు, సిబ్బంది తదితరులున్నారు.

టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



చింతపల్లి : క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఉప కోశాధికారి ఐడీ ప్రసన్న కుమార్



గుర్రంపోడులో..

చింతపల్లి : మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్, డైరీని గురువారం నాంపల్లి సబ్ ట్రెజరీ అధికారి ప్రసన్నకుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి కాంప్లెక్స్ హెచ్ఎం లక్ష్మి, కార్యదర్శులు కృష్ణారెడ్డి, యాదగిరి, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిలివేరు నారాయణ, ముసుగు ఆనంద్ బాబు పాల్గొన్నారు.

డిండి: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో టీఎస్‌యూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని గురువారం ఎంఈఓ గోప్యానాయక్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండలాధ్యక్ష కార్యదర్శులు రామారావు, పవన్, ఉపాధ్యాయులు సుజాత, రహమతుల్లా, వెంకటయ్య, సందీప్, తరుణ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

చందంపేట : టీఎస్‌యూటీఎఫ్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం నేరెడుగొమ్ము మండలంలోని పెద్దమునిగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇన్‌చార్జ్ హెచ్ఎం దామోదర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జానకిరామయ్య, కార్యదర్శి సైదులు, ఉపాధ్యక్షులు ఇంతియాజ్ అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్‌ను ఎంఈఓ వెంకటయ్య ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి చిన వెంకన్న, మండల అధ్యక్ష్యకార్యదర్శులు జీవన్‌కుమార్, సురేష్, వెంకన్న, ఉపాధ్యాయులు సువర్ణ, నాగమణి, నాగరాజు, బాబురావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గుర్రంపోడు : తెలంగాణా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) డైరీ, క్యాలెండర్‌ను గురువారం మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల శాఖ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. స్థానిక కాంప్లెక్స్ హెచ్ఎం సంధ్యారాణి, సీనియర్ ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు విజయనిర్మల, కోశాధికారి సురేష్‌కుమార్, శంకర్, రామలింగమ్మ, శ్రీదేవి, అలివేలు, గిరిబాబు, పాల్గొన్నారు.

ఎరువుల విక్రయంలో ఈ -పాస్ తప్పనిసరి



పెద్దవూరలో ఫర్టిలైజర్ దుకాణంలో రికార్డులను తనిఖీ చేస్తున్న ఏఓ సందీప్

పెద్దవూర : ఆధార్ కార్డు తీసుకువచ్చిన రైతులకే ఈ–పాస్ యంత్రాల ద్వారా కాంప్లెక్స్ ఎరువులను విక్రయించాలని మండల వ్యవసాయశాఖ అధికారి సందీప్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాల్లోని స్టార్ రిజిస్టర్లను, ఈ–పాస్ యంత్రాల పనితీరు, స్టాక్ నిల్వలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఎరువుల దుకాణదారులు ఈ–పాస్ యంత్రాన్ని తప్పనిసరిగా వినియోగించాలని పేర్కొన్నారు. ఈ పాస్ యంత్రంలో నమోదైన స్టాక్ వివరాలు, దుకాణంలో నిల్వ ఉన్న సరుకుకు సరిపోవాలని సూచించారు. కల్తీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కొనుగోలు చేసిన ప్రతి రైతుకూ బిల్లు ఇవ్వాలని సూచించారు.స్టాక్ వివరాలను, విత్తనాల రేట్లను నోటీసు బోర్డుపై రాసి ఉంచాలన్నారు. దుకాణాల్లో కాలం చెల్లిన క్రిమిసంహారక మందులు, కాంప్లెక్స్ ఎరువులు ఏమైనా ఉన్నాయా అని పరిశీలించారు. ఆయన వెంట లక్ష్మారెడ్డి, లక్ష్మణ్, నర్సిరెడ్డి ఉన్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ టౌన్ : 2025 పీఆర్‌టీయూ–టీఎస్ ఆధ్వర్యంలో ప్రచురించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పీఆర్‌టీయూ నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ–టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జానారెడ్డి, ఎంఈఓలు బాలాజీనాయక్, బాలు నాయక్, లక్ష్మణ్‌నాయక్, ప్రధానోపాధ్యాయులు గోపినాయక్, నారాయణరెడ్డి, రామిరెడ్డి, వెంకట్ రెడ్డి, అశోక్, కిశోర్, ప్రభాకర్‌రెడ్డి, సత్యనారాయణ, నిరంజన్‌రెడ్డి, రమేశ్, సైదిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రంగారెడ్డి, దామోదర్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, వెంకట్‌రెడ్డిలతో పాటు పలువురు నాయకులు ఉన్నారు.

సబ్ కలెక్టర్ కార్యాలయంలో..

తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్(ట్రెసా) ఆధ్వర్యంలో ముద్రించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్‌కు రెవెన్యూ ఉద్యోగులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ హరిబాబు, డీఏఓ శర్మ, హజీ, సందీప్, జమాల్‌లు ఉన్నారు.

జీఓ విడుదల చేయాలని హమాలీల ధర్నా

పెద్దవూర : గతంలో సివిల్ సప్లయ్స్ రాష్ట్ర కమిషనర్‌తో కుదురిన కూలి రేట్ల ఒప్పందం జీఓను వెంటనే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లయస్ హమాలీ యూనియన్ మండల అధ్యక్షుడు కాటేపల్లి వెంకటయ్య డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవదిక సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. గతంలో క్వింటాకు ఎగుమతి, దిగుమతి కలిపి రూ26లు చెల్లించేవారని ప్రభుత్వం జరిపిన చర్చలతో రూ. 29లకు ఒప్పందం కుదిరిందని పేర్కొన్నారు. అప్పటినుంచి ఇప్పటివరకు పాత రేట్లనే ఇస్తున్నారన్నారు. పెరిగిన రేట్లను గత 2024 జనవరి నుంచి అమలు చేస్తూ ఏరియర్స్‌తో కలిపి చెల్లించాలని డిమాండ్ చేశారు. హమాలీ కార్మికులకు, స్వీపర్లకు రూ.10లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోట లక్ష్మయ్య, బొడ్డు వెంకన్న, జె.సైదయ్య, సల్ల లక్ష్మయ్య, రావుల సైదయ్య, శేఖర్, తరి నాగరాజు, ఆవుల నాగరాజు, నరహరి పాల్గొన్నారు.



గోదాం ఎదుట ధర్నా చేస్తున్న హమాలీలు

విద్యార్థినుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి



వంట గదిని పరిశీలిస్తున్న డీఎస్ఓ

గుర్రంపోడు : విద్యార్థినుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా పౌరసరఫరాల అధికారి వి. వెంకటేశ్వర్లు ఏఎస్ఎంకు సూచించారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థినుల వసతిగృహాన్ని గురువారం ఆయన తనిఖీ చేశారు. వంట గది, స్టోర్ రూమ్‌లను, బియ్యం నాణ్యతను పరిశీలించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. నూతన సంవత్సరం సందర్భంగా డీఎస్ఓ విద్యార్థినులకు స్వీట్లు పంపిణీ చేశారు. డీఎస్ఓ వెంట ఎంపీడీఓ మంజుల, ఆర్ఐ సైదులు గౌడ్, వార్డెన్ స్వాతి పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం

మిర్యాలగూడ టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం సావిత్రీబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలని ఉత్తర్వులను జారీ చేయడం హర్షణీయమని బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రాపోలు పరమేశ్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ అక్షరాన్ని ఆయుధంగా చేసుకొని బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన సాధ్వీమణి సావిత్రీబాయి పూలే అన్నారు. అనేక అవమానాలు భరించి విద్యా వ్యాప్తి కోసం ఆమె చేసిన కృషి మరువలేనిదన్నారు.

విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి

హాలియా : విద్యుదాఘాతంతో ఓ పాడి గేదె మృతి చెందిన ఘటన అనుముల మండలంలోని మారేపల్లిలో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం మారేపల్లి గ్రామానికి చెందిన బాధిత రైతు ఎం మహేశ్‌కు చెందిన పాడి గేదె మేత కోసం గ్రామ శివారుకు వ్యవసాయ పొలాల్లోకి వెళ్లింది. ఈ క్రమంలో గేదె మేత మేసుకుంటూ ఎల్‌టీ విద్యుత్ లైన్ ఉన్న కర్రను తాకడంతో విద్యుత్ తీగలు తెగి పాడిగేదెపై పడడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. గేదే మృతి చెందడం వల్ల 70వేల నష్టం జరిగినట్లు బాధిత రైతు మహేశ్ తెలిపాడు.

ఎస్సీ బాలికల వసతి గృహం సందర్శన



సబ్ కలెక్టర్ నారాయణ అమిత్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న విద్యార్థిని

మిర్యాలగూడ : పట్టణంలోని ఎస్సీ బాలికల వసతిగృహాన్ని సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ గురువారం సందర్శించారు. ఈసందర్భంగా ఆయన వసతిగృహంలోని వంట గదిని, భోజనాన్ని పరిశీలించి విద్యార్థినుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థినులు సబ్‌కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

భవన నిర్మాణ కార్మికం సంఘం కమిటీ ఎన్నిక

మిర్యాలగూడ : సీఐటీయూ అనుబంధ సంఘమైన చైతన్య తాపీ భవన నిర్మాణ కార్మిక సంఘం దామరచర్ల మండల నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా దేరంగుల దుర్గయ్య, ఉపాధ్యక్షుడిగా ఉప్పు రాంబాబు, కార్యదర్శిగా యాసం నరసింహారావు, సహాయ కార్యదర్శిగా కొమ్ము రాజేష్, కోశాధికారిగా బైరం రోశయ్యతోపాటు మరో పది మంది కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో బైరం దయానంద్, పల్లా సుదర్శన్, బైరం సైదులు, పల్లపు సైదులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు వాటర్ ఫిల్టర్ బహూకరణ

మిర్యాలగూడ టౌన్ : మండలంలోని లావూడితండా ప్రాథమిక పాఠశాలకు గురువారం స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు కెనరా బ్యాంక్ డివిజనల్ మేనేజర్ ధనావత్ రమేశ్ సహకారంతో కుటుంబ సభ్యులు వాటర్ ఫిల్టర్ బహూకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి బంటు వాణి, పాఠశాల ఉపాధ్యాయులు రాజ్యానాయక్, సైదానాయక్, జ్ఞానేశ్వరీ, టి.సైదులు, ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రీజినల్ కార్యదర్శి రమేష్, గుంటూరు కెనరా బ్యాంకు డివిజనల్ రమేష్ తల్లిదండ్రులు కాలియా, బాజులను సత్కరించారు.

ఏబీ బర్ధన్‌కు నివాళి

దేవరకొండ : సీపీఐ జాతీయ అగ్రనేత ఏబీ బర్ధన్

సంక్షిప్త సమాచారం

9వ వర్ధంతిని గురువారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి బర్ధన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిస్వార్థ నాయకులు ఎబీ బర్ధన్ తన చివరి శ్వాస వరకు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లా రంగారెడ్డి, ఆంజనేయులు, వెంకట్రాములు, మైనొద్దీన్, నూనె వెంకటేశ్వర్లు, పగిళ్ల బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

హాలియా : అనుముల మండలంలోని యాచారం గ్రామానికి చెందిన రిటైర్డ్ మండల విద్యాధికారి నిమ్మల డాకాల్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం యాచారంలో నిమ్మల డాకాల్‌రెడ్డి దశదిన కర్మకు ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి హాజరై డాకాల్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాములు గౌడ్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు నిమ్మల వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు నిమ్మల నిరంజన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

మైనార్టీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి

చింతపల్లి : రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో మైనార్టీలకు జనాభా ప్రతిపాదికన రిజర్వేషన్లను కేటాయించాలని మాజీ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ పాషా గురువారం ఒక ప్రకటనలో కోరారు. జస్టిస్ రాజేందర్ సచర్ కమిటీ నివేదిక ప్రకారం ముస్లిం సమాజం దయనీయమైన సామాజిక ఆర్థిక దుస్థితిలో ఉందని, కానీ పాలకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమన్నారు. మైనార్టీలకు ప్రత్యేకమైన రిజర్వేషన్ జనాభా ప్రతిపాదికంగా కేటాయించాలని డిమాండ్ చేశారు.

బాధిత కుటుంబాలకు జానారెడ్డి పరామర్శ

హాలియా : అనుముల మండలంలోని మధారిగూడెం గ్రామానికి చెందిన రిక్కల వాసుదేవారెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ రెండు రోజుల క్రితం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ సీఎల్పీనేత, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి గురువారం హాలియా పట్టణంలోని మృతుడి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

వేములపల్లి (మాడుగులపల్లి) : మాడుగులపల్లి మండలంలోని ధర్మాపురం గ్రామానికి చెందిన చింతరెడ్డి శ్రీరాంరెడ్డి అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి జానారెడ్డి గురువారం గ్రామానికి చేరుకొని శ్రీరాంరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, పీసీసీ జనరల్ సెక్రటరీ కొండేటి మల్లయ్య ఉన్నారు.